# స్వచ్ఛభారత్ వారోత్సవాలు ప్రారంభం

**కావలి(పురపాలకం), న్యూస్‌టుడే :** ప్రభుత్వం పిలుపుమేరకు కావలి పట్టణంలో స్వచ్ఛభారత్ వారోత్సవాలను పుర కమిషనర్ ఎ. వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఆదివారం పుర సిబ్బందితో కలిసి బహిరంగ మలవిసర్జన ప్రాంతాలకు వెళ్లి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో మరుగుదొడ్ల నిర్మాణం వేగవంతం చేసినట్లు చెప్పారు. గతంలో దరఖాస్తు చేసుకున్నవారు నిర్మించుకోకపోవడంతో వారిని గుర్తించి తొలగించే చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు వీరి స్థానంలో కొత్తవారికి అవకాశం కల్పిస్తామన్నారు. ప్రతి సోమవారం జరిగే ప్రత్యేక ప్రజా విజ్ఞప్తుల దినాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.